# సూర్యోపాసన

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



సూర్యోపాసన

మన ధర్మంలో మనం అన్నింటిలో, అంతటా భగవంతుని చూస్తాము!!

"ఆత్మవత్ సర్వ భూతాని" నాలో నున్న 'ఆత్మజ్యోతి' అన్ని

జీవులలో చరాచర జగత్తులో కూడా వున్నది !

అదే పరమాత్మ ! అదే పరంజ్యోతి పర బ్రహ్మ స్వరూపం ! ఆత్మ చైతన్యం !!

అందుకే చెట్టు, పుట్ట, రాయి, రప్ప లో కూడా ఆ భగవంతుని దర్శిస్తాడు ! ఇది తెలియక చేసే మూఢత్వం కాదు తెలిసి చేసే దివ్యత్వం !!

అంతటా వున్న భగవంతుడు నేను పూజించే ఈ 'విగ్రహం, లో ఎందుకు వుండడు తప్పక వుంటాడు అని పరమ భక్తితో, పరమ విశ్వాసంతో చేసేదే !!ఉపాసన !!

మన ధర్మంలో అనేక ఉపాసనలున్నాయి !

అందులో 'సూర్యోపాసన' ముఖ్యమైనది !!

సూర్యుడు ప్రత్యక్ష దైవం ! ఈ జగత్తుకంతటికీ వెలుగును

వేడిమిని ప్రసాదించే పరంజ్యోతి స్వరూపుడు !!

మన భౌతికమైన కనులతో చూడ గలిగే 'సూర్యనారాయణుడు' ! ఆరోగ్య ప్రధాత !

"ఆరోగ్యం భాస్కారాధిచ్ఛేత్ " అంటుంది శాస్త్రం !

సూర్యభగవానుడు " నమస్కార ప్రియుడు" !!

ప్రతి రోజు సూర్య నమస్కారములను చేయండి !!

ఆరోగ్యాన్ని పొందండి !!

సూర్యధ్యానం :-

"ద్యేయస్సదా సవితృమండల మధ్యవర్తీ

నారాయణ సరసిజాసన సన్నివిష్టః !

కేయూరవాస్ మకరకుండల వాస్ కిరీటీ

హారీ హిరణ్మయ వపుధృత శంఖ చక్రః !!

తాత్పర్యం :- సర్వాలంకార భూషితుడును, శంఖ,చక్ర, గదా

పద్మములను ధరించిన వాడును, పద్మాసన స్థితుడును,

హిరణ్మయ స్వరూపుడును, "సూర్యమండలాంతర్గతుడైన

శ్రీ సూర్య నారాయణుని " మేము  ఆరాధించుచున్నాము !!

సూర్యనమస్కార మంత్రములు :-

1 - ఓం  మిత్రాయ  నమః

2 - ఓం  రవయే  నమః

3 - ఓం  సూర్యాయ  నమః

4 - ఓం  భానవే  నమః

5 - ఓం  ఖగాయ  నమః

6 - ఓం  పూష్ణే  నమః

7 - ఓం  హిరణ్యగర్భాయ నమః

8 - ఓం  మరీచయే  నమః

9 - ఓం  ఆధిత్యాయ  నమః

10 - ఓం  సవిత్రే  నమః

11 - ఓం  అర్కాయ నమః

12 - ఓం  భాస్కరాయ  నమః

" ఓం  శ్రీ  సవితృ  సూర్య  నారాయణాయ  నమః "

" ఆధిత్యస్య నమస్కారాన్  యే కుర్వంతి  దినే  దినే !

ఆయుః  ప్రజ్ఞా  బలం వీర్యం  తేజస్తేజాంచ జాయతే !!

మనం ప్రతి రోజు సూర్య నమస్కారాలను చేద్దాము !!

మన ధర్మాన్ని  మనం  కాపాడుకుందాము !!

విశ్వశాంతి వర్ధిల్లును గాక !